OSMANIA UNIVERSITY LIBRARY

*Approved by the Text Book Committee of Madras. (Vide Ft. St. George Gazette Part I-B Page 171, dated 6th March 1923.)*

# CHITRA :: ::
# BHARATAMU

(TELUGU PROSE)

:: :: BY :: ::


## P. V. SUBBA RAO

*Author of*
*Suvarnamukhi, Gungabayi, Duryodhana Parabhavam, Buddhi Sagara Vijayam etc.*


*SECOND EDITION.*


PUBLISHED BY
P. V. RAMANAIAH & SON,
GUNTUR.

PRINTED AT
THE VANI PRESS, BEZWADA.

*1923.*


*Copy Right.* REGISTERED.

పీఠమున నిల్పి యుగ్రుండైన ప్రభాకరునిపైఁ జూపులు నిగిడించి పంచాగ్ని మధ్యంబునఁ బరమాశ్చర్యంబుగ నిలిచియుండె. హేమంతమునఁగూడఁ గుత్తుకబంటి నీటిలో నిలిచి యుండుచు హరి నాత్మ నిల్పి యమ్మౌని కుంజరుండు తదేకదీక్షను గరుడ గంధర్వయక్ష కింపురుష సిద్ధ సాధ్య విద్యాధరాదులు సన్నుతింపఁ దపంబుఁ జేయుచుండె.

—• చారులు తుల్యుని విషయము నింద్రున కెఱింగించుట. •—

ఇట్లుండ నింద్రుండు నాకనాథుఁడు లోకములలోని చిత్రము లరసి రమ్మని చారుల నంపఁదలంచె. చారులే రాజులకు దూరపు వస్తువులను గనఁజేయు కన్నులు. వారిమూలముననే ప్రభువులు మేలుకీళ్ళెరయ దక్షులగుదురు. వారును గనుసన్నల సంచరించి నిజాధిపుండు గోరినవచ్చి యెఱిగింపఁ దెలుపఁగలరు. వాసవుఁడు విమలాచారులగు నిద్దఱ గూఢచారులఁ జేరఁబిలిచి యిట్లనియె.

చారులారా! మీరు భూపాతాళలోకంబులకేగి రావలయును. గోవిప్రాదులకు భూసురులు వేదవిధి నతిక్రమించక సంచరించుచున్నది లేనిదిగ కనిపెట్టుఁడు. రాజులు నీతిపరాయణులై స్వధర్మములను పాలించుచున్నది లేనిది శోధింపుఁడు. ప్రతి యుత్తమ వైశ్యపుంగవులు ధర్మబుద్ధులై పుణ్యము సేయుచున్నదియు లేనిదియు విచారింపుఁడు. నాల్గుజాతులవారు సద్వర్తనము గలిగి ప్రవర్తించుచున్నది లేనిది కనుఁగొనుఁడు. నియమబద్ధులై ప్రజాళి చరించుచున్నదియు లేనిదియు పరీక్షించి రండు. యోగింద్రులు నిర్మలచిత్తంబులతో బ్రహ్మనిష్ఠాగరిష్ఠులై తపం బాచరిం

చుచున్నది భేషజంబునకై లోకుల మానగించుచున్నది వరికింపుఁడు. బ్రహ్మచారుల నిష్కల్మషచర్యలును గృహస్థుల సదాచారములును బతివ్రతల పతిభక్తియు, యోగ్యుల దైవభూసురాతిథిపూజలయం దనురక్తియు శ్రద్ధాసక్తులై పరికింపుఁడు

అట్లు స్వామిచే సన్మానితులై చారులు ధరణీతలంబునకుఁ జేరిరి. సమస్తవస్తువిస్తారంబులగు సప్తద్వీపంబులును దేదీప్యమానంబులగు నగరంబులును నవరత్నజాలంబులకు నిలయంబులగు పర్వతంబులును, ఘనసిగిరిమాత్రంబున మహాపాతకంబులనెల్లం బాపం జేయు సమర్థంబులగు తీర్థంబులును, పవిత్రంబులగు పుణ్యక్షేత్రంబులును. రాజనులను గనుంగొనుచు జరించుచుండిరి. ఇట్లొసగ్యనెడ నొకనాఁడు కనుఁగొనగా కొం హస్తద్వయంబును నాసాపుటములకుఁ జేసి సర్వేంద్రియనిగ్రహం బొనర్చి శ్రీపతి మనోజలజంబున నునిచి మానసా యుక్తించుచున్న తుల్యముని చంద్రుఁగాంచి భయభ్రాంతులైరి.

ఒకచారుఁడు—ఈపరమహంస లోకమాలసీఁ జనుడంచుటకు తీవ్రతపముఁ జేయుచున్నట్లున్నది.

రెండవచారుఁడు—కొంపదీసి ఈశ్వరుఁడు కాఁడుగదా?

మూఁడవచారుఁడు—శూలమేది? కానరాదే. నీ తెలివి తెల్లవారెను. మూఁడవకన్ను లేదుగదోయి.

రెండవచారుఁడు—వాఁడే భక్తుఁడై యుండనోపు.

మూఁడవచారుఁడు—అట్లైన జటుగుచ్ఛము లేవి?

రెండవచారుఁడు—నిశ్చయముగ నితఁడు రమాధవుఁడే.

# చిత్ర భారతము.

మన్మథుఁడు—రుద్రుఁడును బ్రహ్మయు నాకుఁ దృణప్రాయులైరి. నాకు మునులన్న నొకలెక్కయా? మద్ధనుఃప్రభావంబునఁ బొనుమవృత్తిమానిన పడంతుకలుగారా దేవా! అమ్మునితపంబు వారించి నీకు మెప్పుఁబుట్టించెదఁ జూడుము.

ఇంద్రిరాసంగానని పల్కులచే నింద్రుండవిచ్ఛిన్నంబగు సంతసంబున సవర్ణమణి భూషణాంబరాదులు పెట్టనిచ్చి ప్రియపూర్వకంబుగా ననిపె.

ఆ పిమ్మట రంభం గాంచి యిట్లనియె.

తరుణీ!

క॥ ధరణీతలమున యోగీ
శ్వరుఁడొక్కఁడు తపంబొనర్పఁగ సంతత నిష్ఠా
పరుఁడై తపమొనరింపఁగఁ
దరుణీ భువనంబులెల్లఁ దల్లడమందెన్.

క॥ కావున భువనత్రయమును
గావుము నను బ్రోవు తుల్య ఘనతపముమపం
గావ నయోపాయంబులు
వేవేలును నీవుదక్క విమలేందుముఖీ.

రంభ—స్వామీ! నావిన్నపమాలకింపుము. నీయెడుట నిచ్చకములు పల్కుటకు నేనొల్లను. ఇతరులు బుద్ధిగాలి పల్కినఁ బల్కనిమ్ము. కార్యసిద్ధిఁగాని యమ్మహాత్ముని చిత్తము నొచ్చినఁ గీడనిక్కువము. కందర్పుఁడు చెల్లాటముగ హరునిపై

ఇద్దియె సమయంబని మదనుండు తనబలంబున కుపక్ర మింప సెలవైసంగి గుణములసంధించివదలె. బ్రహ్మానందమునఁ దేలుచున్న సంయమీంద్రునకు రంభ పాట యానందము గూర్చుటేటిమాట. అంతఁ గొంతవడికి ముని యించుక కను లెత్తిచూచె. తుల్యఁ డాపూఁబోఁడింగాంచి సౌందర్యంబున కాశ్చర్యమొంది నెమ్మనంబున నిట్లనుకొనియె.

గీ॥ పలుక విహరింప నేర్చిన పసిఁడిబొమ్మ
రూపు గైకొని మెలఁగు మెఱుఁగు దీఁగ
పొసఁగఁ జైతన్య మొందిన పుష్పలతిక
గాని యిది కాంతయని నమ్మఁగాదు మదిని.

అట్లా యోగివల్లభుఁడు నాలేమ సకలావయవంబులఁ గాంచుచు బ్రహ్మసృష్టిసామర్థ్యంబు నెంచుచుండె. తాపా ర్వకఁ దన్ను వీక్షించుచుండుటఁ బట్టి యయ్యతివయుం డాత్మా ధీనుండయ్యెనని రంభ ధైర్యము వహించె.

అంత నా రమణీశిరోమణి యొయ్యారముగ లేచి నిలిచి వినయముమీఱ హస్తయుగ్మము మోడ్చి సంభ్రమ మున నిట్లనియె.

"స్వర్గలోక సౌఖ్యంబుల నపేక్షించువారికెల్లరకు నాక క్షణమాత్రమునగు నే నిదే నిను దర్శింపవచ్చితి. అట్టి నన్నాద రింపకుంట న్యాయమా? తనువు నింతగ నొవ్వఁ జేసికొని పొందనున్న బ్రహ్మానందకేళి యీ రంభానందకేళి కంటె మిన్నయె? నాతోడ దివ్యభోగంబుల ననుభవింపుము."

ఈప్రశ్నతో నాతనిగుండె జల్లుమని యథార్థమెఱింగించిన పైమాటనున్న కీడెద్దియో యని సందేహించుచు భీతిచే నాపాదమస్తకము గడగడవడంక మోమున వెల్లఁదనమూని మాటతడఁబడ నిజచరిత్రము చెప్పఁగడాఁగె.

దురంత చింతాక్రాంతస్వాంతుఁడై యజ్ఞనాథుఁడు కమలోద్భవాదులు సహాయమొనరింప నిరసించిన వారను పల్కులు లోనుగాఁగల స్వీయచరిత్రంబుఁదెల్పిన

ఉ. ఆ నరనాథువాక్యము భయంకరమై తనవీనులందు ను
గ్రానలకీలసోఁకిన క్రియం బరితాపమునొందఁజేయఁ గ
న్గొనల నశ్రులుప్పతిల గుండెలుజల్లన వెచ్చనూర్చుచు
న్మానసవీథిఁ జింతలుచుమ్రాన్పడి యుండెనరుంతు దుఃఖియై.

హా! నే నేటి కీక్రూరదేశముం జేరితి? కారణమారయక నే నేటి కథయమునఁగితి? శ్రీమాధవా! నన్ను మోసగించితివిగదా. కార్యార్థివై మున్ముందుగ వైరి శ్రీకృష్ణభగవానుఁడని తెల్పిన రక్షింపనని యుపాయము పన్నితివి. మా ముఖ్యప్రాణమును మాకులదైవమును మాదేశికుండును మాకత్యంత మిత్రుండును మాకేడుగడయునగు కృష్ణుఁడా నీకు వైరి!

తే. అట్టి పరమాత్మునితోడ నే నని యొనర్ప
నెట్లు దేహంబుతోఁ జరించు టెట్టు
లీధరాధిపుఁగాపాడు టెట్లు దీని
కేమి చేయుదు నిందఱకేదిగతియొ!

ముకుందుని ప్రతాపము సమగ్రంబున నెఱింగియు నే నేమని యాతని ప్రమోల భండనంబున నెదిరి నిలువఁగల సా

గాచుట యుభయులకు నయంబు. లేకున్న నాలావును నర్జునుని పరాక్రమంబును జ్ఞప్తికి తెచ్చుకొనుము”

అర్జునుండిట్లనియె. “పిల్లినిఁ బెంచిన బెబ్బులియయ్యె నను కొనుము. నావృద్ధికి నీవేమూలకారణుండవు. మంచియో చెడ్డయో పుడమితేశినిం గాచెదనంటి. నా మేనం బ్రాణంబులుండునంతవరకు నాతనిం గాచుట నావిధి”

బలరాముఁడు—ఏమి కృష్ణా! మాటాడకున్నావు? అక్రూరునిపల్కులు మృషలేమోయని యనుమానపడుచున్నట్లున్నావు. కానున్న నీవు నీవారని హెచ్చుగనమ్మిన పాండవేయులపల్కు లిట్లుండుననుకొనఁ గావంతేని యవకాశముఁడునా! అందుఁ బాండవమధ్యముండు నీమాట కెదురాడునా? ఇదేటి మాట! అక్రూరా! అసందర్భంబులాడుచున్నావు. నిదురయందున్నావా? కలవరింతమాటలు కావుకదా? కిరీటికీర్తి కాపాడుటే నీకుబరమధర్మము. ఆతని ప్రతిష్ఠగాపాడుటకై నీప్రతినవిసర్జించుకొనుటయొప్పు. గౌరవార్హులకు గౌరవహాని నేకూర్పనెంచుటకు నంసిద్ధుడవైనందులకుఁ గృష్ణా నీవునిశ్చయముగ శిక్షార్హుండవు. వారామాట ననకమున్నకుండినందులకు వగచుచున్నాను. కృష్ణా! మునిఁగినదేమి? వారిదూతరానేల? వారికిఁ బ్రయాస గల్గింపనేల? నీవేమున్ముందుగ నేఁగి యూపదలు మూడినపుడు మీరందఱేకమగుదురో కారో పరీక్షించుటకిట్లొనర్చితినని ఏదో మాయోపాయంబుపన్నుము. నిన్నెవ్వరు వేలెత్తి లెక్కింపరు. చెడ్డపేరు వచ్చినమూకువచ్చును.

కృష్ణుఁడు! అన్నయ్యా! నీపల్కులు చోద్యంబయ్యెడి.

చేసి మూలనున్న ముసలినిఁ జంపెనన్నట్లు బాహుపరాక్రమముఁ జూపెదననుట యార్యసమ్మతము, ధర్మసిద్ధాంతముఁ గాఁబోలు!

సహదేవుని పల్కులకు నీలాంబరుండు పక పక నవ్వె. గదుండు పరిహాసమొనర్చె. కృతవర్మ కృష్ణునకుఁ గన్నుఁ గీటె. సాంబుఁడు తల పంకింపసాగె. అసమబాణుఁడు భుజంబప్పళించె. ఉగ్రసేనుండు చేతులం దట్టె. అనిరుద్ధుండు చేకితానుఁ బైపైఁ జేవైచి మీసంబుల మెలివైచుచుండె. ఋషభుఁడును చారుదేష్ణుండును బాడ్లు పటపటఁ గొట్టికిరి. సారణుఁ డట్టహాసంబు నొనర్చె. సాత్యకి పెదవివిఱిచెను. కొలువంతట గుసగుసలు చెలఁగె. అట్టి సభను సహదేవుండు కలయఁ జూచి గను లెఱ్ఱఁ జేసి యిట్లనియె.

"సభాసదులారా! మీచర్యలు కడుఁగడు విచిత్రంబులు. నా సామభాషణంబులకు సభవారెల్లరు విపరీతార్థంబు లొనర్చుకొనినట్లు తోఁచెడిని. బాంధవ్యంబు నెంచి యీపగిదిఁ బల్కితినిగాని వేఱుగ నెంచకుఁడు. బలప్రతాపాదుల భండనంబె వెలిపెట్టు.

కృష్ణుఁడు—బావా! ఆగ్రహింపకుము. మావారు తమరెల్లరు మదించిన యేనుఁగులవంటివారనియు, మూఁడు లోకంబులఁ బేరుగన్న శౌర్యతేజోనిధులనియు, నాహవంబున ప్రత్యగ్రులై మలమల మాడ్చికొని తిందురనియు నెఱుంగక పరిహసించిరి. అయ్యో! మీబలమెక్కడ! మీరెక్కడ! ఆది నుండియు మీరు నిజప్రతాపంబున వెలిఁగినవారు. కురురాజొనర్చు క్రౌర్యములఁ గాచుకొంటిరి. రాజసూయంబు నొన

గాతండు నేలంగూలె. అదిగని యాతని కుమారుండైనసోమ
త్తుఁ డుగ్రమూర్తియై యుగ్రసేను జివ్వనంజేరి యాతని తల
ఱికె. అంత నచ్చేకితానుఁడు నూఱుతూపుల సోమదత్తుపైఁ
రికింప నాతండు మదినెంచకఁ బిడుగువంటియొకమార్గణంబున
వ్విరుంగూలసేసె. మత్స్యనాయకుండగు విరటుండుద్ధవునిచేఁ
నుంపఁబడియె. దీనఁ బాంచాలపతి క్రుద్ధుండై సింహనాదం
ొనర్చి శస్త్రపరంపరలుద్ధవునిపైఁబఱచి తుదకు శక్తినివదలె.
ద్ధానితాకుడున కుద్ధవుండు ధరణిం జతికిలంబడి యుసురు
ంబాసె. అంత నక్రూరుం డడలుచు నాతని ఘోటకంబులం
ూల్చి, సారథిందునిమి ఛత్రచామరంబులఁ బుడమిఁబడవైచి
మర్ధచంద్రబాణంబున నప్పాంచాలపతి మూర్ధంబుఁద్రుంచి
ంహనాదంబొనర్చె. ఆరవంబువిని శిఖండి మహారోషముతో
ండతర గమనంబున నేతెంచి పటు విశిఖంబులం గప్పి
మాతని ఖండించె.

ప్రొద్దుగ్రుంకుటచే నిరుపార్శ్వంబుల వారును బోరు
గాలించి నిజస్కంధావారంబులకుఁ జని మజ్జన భోజనాదులు
లిపి సుఖులైయుండిరి. హతులైన వారిందలంచుకొని దుఃఖిం
ంచు వైరంబు హెచ్చ నెప్పుడెప్పుడు సూర్యోదయంబగునా
యని రణకుతూహల చిత్తులై యుండిరి.

అట్లు సమరంబు పదియాఱు దినములుజరిగె. పాండవ
ైన్యంబున భీష్మద్రోణ కృపాశ్వత్థామ కర్ణభూరిశ్రవులును,
యుధిష్ఠిర భీమార్జున నకుల సహదేవ దుర్యోధన దుశ్శాసను
ులును, శిఖండి ధృష్టద్యుమ్నులును, శల్యుండును, సుత్తివహా

